www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 143 | బుధవారం | 09 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజిలు : 8 | వెల : 4

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి



3

### ఎయిర్‌పోర్టు పనులు

## త్వరలో పూర్తి చేస్తాం



తొలిఅడుగు, విజయనగరం : భోగాపురం ఎయిర్ పోర్ట్‌కు సంబంధించి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు  సంచలన ప్రకటన చేశారు. ఎయిర్‌పోర్టు పనులు త్వరలో పూర్తి చేస్తామని వెల్లడించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 71 శాతం పనులు అయ్యాయని తెలిపారు. మట్టి పనులు వందశాతం, రన్ వే 97%, ట్యాక్సీ వే 92% టెర్మినల్

2

### గవర్నర్లపై సుప్రీం తీర్పు

## అన్ని రాష్ట్రాలకు పెద్ద విజయం


తొలిఅడుగు, , చెన్నై: రాష్ట్ర బిల్లులపై గవర్నర్ పాత్రకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అభివర్ణించారు. ఈ తీర్పు కేవలం తమిళనాడుకు మాత్రమే పరిమితం కాదని, ఇది అన్ని రాష్ట్రాలు సాధించిన విజయమని అన్నారు. సుప్రీంకోర్టు నుంచి తమిళనాడు ప్రభుత్వానికి లభించిన ఊరటపై అసెంబ్లీలో స్టాలిన్ మాట్లాడుతూ, సుప్రీంకోర్టు తీర్పుతో గవర్నర్ నిలిపి

2



### 19 ఏళ్ల యువతిపై

## 23 మంది గ్యాంగ్ రేప్



తొలిఅడుగు, ఇంటర్నెట్ డెస్క్: ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో దారుణ ఘటన వెలుగు చూసింది. 19 ఏళ్ల యువతిపై గ్యాంప్ రేప్ జరిగింది. 23 మంది కీచకులు 6 రోజుల పాటు అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమెకు మత్తు మందిచ్చి..

2

### 10 నిమిషాలల్లోనే

## రిజిస్ట్రేషన్ పూర్తి



వెల్లడించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

తొలిఅడుగు, హైదరాబాద్ : స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖను ప్రక్షాళన చేసేందుకు సిద్ధమైన తెలంగాణ

2

# దోషులకు ఉరే సరి

## - దిల్‌సుఖ్‌నగర్ జంటపేలుళ్లు.. మరణశిక్షే సరి :హైకోర్టు ధర్మాసనం

- దోషుల్లో పరివర్తన వస్తుందనే విశ్వాసం కనిపించడం లేదు
- శిక్షను జీవితఖైదుగా మార్చడం వృథా.. హైకోర్టు ధర్మాసనం
- 45 రోజుల పాటు 157 మంది సాక్షుల విచారణ
- ఆ ఘటన నేటికీ వెంటాడుతున్న పీడకలు.. బాధితుల ఆవేదన



తొలిఅడుగు, హైదరాబాద్ : దిల్‌సుఖ్‌నగర్ జంట పేలుళ్ల కేసులో దోషులకు మరణశిక్షే సరి అని హైకోర్టు ధ్రువీకరించింది. ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు వీరికి మరణశిక్ష విధిస్తూ 2016లో ఇచ్చిన తీర్పును సమర్థిస్తూ.. దోషుల్లో పరివర్తన వస్తుందనే విశ్వాసం కనిపించడం లేదని, శిక్షను జీవిత ఖైదుగా మార్చడం వృథా ప్రయాసే అవుతుందని వ్యాఖ్యానించింది. ఎన్ఐఏ కోర్టు తీర్పుపై దోషులు దాఖలు చేసిన అప్పీల్‌ను కొట్టివేసింది. మరణ శిక్ష పడ్డ ఉగ్రవాదుల్లో అసదుల్లా అక్తర్ అలియాస్ హడ్డీ, జియా-ఉర్-రహ్మాన్ అలియాస్ వఘాస్ అలియాస్ నబీల్ అహ్మద్, మహమ్మద్ తహసీన్ అక్తర్ అలియాస్ హసన్ అలియాస్ మోనూ, యాసిన్ భత్కల్ అలియాస్ షారూఖ్, ఎజాజ్ షేక్ అలియాస్ సమర్ అర్మాన్ తుండే అలియాస్ సాగర్ అలియాస్ ఐజాజ్ సయీద్ షేక్ ఉన్నారు. 2013 ఫిబ్రవరి 21న సాయంత్రం 7 గంటల సమయంలో.. సెకన్ల



### భాగ్యనగర్‌లో మారిన

## నేరాల తీరు



- టాస్క్‌లంటూ మస్కా రేటింగ్‌లతో లూటీ!
- నగరంలో వెలుగు చూస్తున్న కొత్త తరహా సైబర్ మోసాలు

తొలిఅడుగు, హైదరాబాద్ : శాలిబండకు చెందిన ఓ ప్రైవేట్ ఉద్యోగికి 'ఫర్‌టెక్ ఫ్యాషన్స్'లో పార్ట్‌టైమ్ ఉద్యోగమంటూ మెసేజ్ వచ్చింది. తమ ప్రొడక్ట్స్‌కు సంస్థ వెబ్‌సైట్‌ను చూసి 5 స్టార్ రేటింగ్ ఇచ్చి ఆదాయం పొందవచ్చని అతడికి ఆశ చూపారు. మొదటి రోజు 3 టాస్క్‌లకు రూ.250 జమ చేశారు. అనంతరం 'అడ్వాన్స్ ఆర్డర్‌కు రూ.10 వేలు ఇన్వెస్ట్ చేస్తే రూ.20 వేలు మళ్లీ ఆ మొత్తం పెట్టుబడి పెడితే రూ.70 వేల రాబడి అని చెప్పి రూ.3.45 లక్షలు కొట్టేశారు. ఇలా సైబర్ మోసాల్లో స్టాక్‌మార్కెట్, ఇన్వెస్ట్‌మెంట్, రేటింగ్ టాస్క్‌లనేవి అగ్రభాగాన ఉన్నాయి. సైబర్ మాయగాళ్లు చిరుద్యోగులు, గృహిణులను టార్గెట్‌గా చేసుకుంటున్నారు. 3 నెలల్లో 300కుపైగా ఈ తరహా కేసులు నమోదయ్యాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. వల విసిరి ఎలా

2

### పవన్ కొడుకు స్కూల్లో ప్రమాదం..

## ఘటనపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి!



తొలిఅడుగు, హైదరాబాద్ : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిన్న కుమారునికి జరిగిన ప్రమాద ఘటనపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి స్పంది ంచారు. పవన్ కుమారుడికి గాయాలు కావడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ చదువుతున్న పాఠ శాలలో ఉదయం అగ్ని ప్రమాదం జరిగింది. ప్రమా దంలో పవన్ కొడుకు శంకర్ సహా పలువురు చిన్నారులు గాయపడ్డారు. అప్రమత్తమైన స్కూల్ సిబ్బంది వారిని వెంటనే హాస్పిటల్‌కు తరలించారు. ప్రస్తుతం పవన్ కుమారుడు శంకర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలిసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్టు పోస్ట్ చేశారు. అయితే మన్యం జిల్లా పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్ కాసేపటి క్రితమే పర్యటన ముగించుకొని వైజాగ్ చేరుకున్నారు. కాసేపట్లో ఆయన సింగపూర్ వెళ్లనున్నారు.

## వేడెక్కిన రాజకీయాలు



తొలిఅడుగు, జగిత్యాల: జగిత్యాల నియోజకవర్గ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఒకరిపై మరొకరు చేసుకుంటున్న వ్యాఖ్యలు సంచలన రేపుతున్నాయి. కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే సంజయ్ చేరడాన్ని మ్నొదట్నుంచీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న జీవన్ రెడ్డి ఆదివారం ఆయనపై విమర్శలు గుప్పించారు. పదేళ్లపాటు బీఆర్ఎస్

2

## రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్



తొలిఅడుగు, హైదరాబాద్ : వేసవి సెలవుల నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే 52 ప్రత్యేక రైళ్లను నడిపిస్తుంది. ఈనెల 10 నుంచి 12 తేదీల మధ్య ఈ స్పెషల్ ట్రైన్లు నడిపిస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. సీఎస్.టీ ముంబయి - ఆదిలాబాద్, హబ్బళ్లి-బనారస్, హబ్బళ్లి-కతిహర్, ఎస్.ఎంబీటీ బెంగళూరు-నారంగి మధ్య ఈ స్పెషల్ ట్రైన్లను నడిపిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్ఓ శ్రీధర్ వెల్లడించారు. ప్రయాణికులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## వక్ఫ్ సవరణ చట్టం అమల్లోకి వచ్చింది

- పార్లమెంటులో ఇటీవలే పాసైన వక్ఫ్ సవరణ బిల్లు
- రాష్ట్రపతి ఆమోద ముద్ర వేయడంతో చట్టంగా మారిన బిల్లు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : వక్ఫ్ సవరణ చట్టం-2025 అమల్లోకి వచ్చింది. ఈ చట్టానికి సంబంధించిన బిల్లు ఇటీవల పార్లమెంటు ఆమోదం పొందిన విషయం తెలిసిందే. దీనిని అమల్లోకి తీసుకువస్తూ కేంద్ర ప్రభుత్వం నేడు

2

# గవర్నర్లపై సుప్రీం తీర్పు అన్ని రాష్ట్రాలకు పెద్ద విజయం

మొదటిపేజీ తరువాయి

ఉంచిన బిల్లులన్నీ ఇప్పుడు ఆయన ఆమోదముద్ర పడి చట్టరూపం దాలుస్తాయని చెప్పారు. అసెంబ్లీ రెండోసారి ఆమోదించిన బిల్లులను గవర్నర్ కాదనలేరని రాజ్యాంగం చెబుతోందని, అయితే ఆయన అందుకు విరుద్ధంగా వ్యవహరించడంతో పాటు, ఎడతెగని జాప్యం చేస్తూ వచ్చారని తెలిపారు. అసెంబ్లీ ఆమోదించిన పదికి పైగా బిల్లులను గవర్నర్ ఆర్ఎన్ రవి అడ్డుకుంటున్నారని, నిరవధికంగా జాప్యం చేస్తున్నారని స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కీలక బిల్లులు ఆమోదం పొందకపోవడంతో ప్రభుత్వం ఇబ్బందులు పడుతోందని ఆ పిటిషన్‌లో పేర్కొంది. దీనిపై మంగళవారంనాడు విచారణ జరిపిన సుప్రీంకోర్టు ధర్మాసనం సంచలన తీర్పునిచ్చింది. బిల్లులను అసెంబ్లీ రెండోసారి ఆమోదించి పంపినప్పుడు దానిని రాష్ట్రపతి పరిశీలనకు గవర్నర్ పంపడం సరికాదని న్యాయమూర్తులు జేబీ పరిడివాలా, ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. బిల్లులను గవర్నర్ నిరవధికంగా నిలిపివేయడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది. గవర్నర్ చర్య చట్టవిరుద్ధమని, ఏకపక్షమని పేర్కొంటూ తీర్పు వెలువరించింది.

సుప్రీంకోర్టు తీర్పుపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామాజిక మాధ్యం "ఎక్స్"లో హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం ఒక్క తమిళనాడుదే కాదని, అన్ని రాష్ట్ర ప్రభుత్వాల విజయమని అన్నారు. రాష్ట్రాలకున్న లెజిస్లేటివ్ హక్కులను పునరుద్ధాటించే తీర్పు ఇదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నామినేట్ చేసిన గవర్నర్లు విపక్ష పాలిత రాష్ట్రాల్లో ప్రగతిశీల లెజిస్లేజివ్ సంస్కరణలను అడ్డుపడే సంస్కృతికి ఈ తీర్పు ఫుల్‌స్టాప్ పెట్టిందన్నారు. కేంద్ర, రాష్ట్ర సంబంధాల మధ్య సమతుల్యతను పునరుద్ధించడంలో కీలకమైన తీర్పునిచ్చిన సుప్రీంకోర్టుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. తమిళనాడు ప్రజలకు, లీగల్ టీమ్‌కు అభినందలు తెలిపారు.

# 10 నిమిషాలల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి

మొదటిపేజీ తరువాయి

వేగంగా సమర్ధవంతమైన, పారదర్శకంగా సేవలందించేలా చర్యలు చేపట్టింది. తెలంగాణ రాష్ట్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది. ఏప్రిల్ 10 నుంచి రిజిస్ట్రేషన్ స్లాట్ బుకింగ్ ప్రారంభమవుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తొలుత ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ నూతన విధానంతో 10 నుంచి 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుందని అన్నారు. గతంలో 45 నిమిషాల సమయం పట్టేది : ప్రస్తుతం ఒక్కో డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ చేసేందుకు దాదాపు 45 నిమిషాల నుంచి గంటవరకు సమయం పడుతోంది. ఆ సమయాన్ని మరింత తగ్గించేందుకు స్లాట్ విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది.

# భాగ్యనగర్‌లో మారిన నేరాల తీరు

మొదటిపేజీ తరువాయి

కొట్టేస్తారంటే : ఇంటి నుంచే రోజూ రూ.1-3 వేలు సంపాదించవచ్చని సందేశాలను పంపిసారు. దేశ, విదేశాల్లోని పర్యాటక ప్రాంతాలు, ప్రముఖ ఉత్పత్తులకు 4, 5 స్టార్ రేటింగ్స్ ఇవ్వాలని చెబుతుంటారు. ఒక్కో టాస్క్‌కు 200-500 రూపాయల వరకు ఇస్తారు. అనుమానం రాకుండా వారి బ్యాంకు అకౌంట్లో నగదు జమ చేస్తారు. తమ దారికి వచ్చారని నిర్ధారించుకున్నాక టోకరా వేస్తారు. 200-250 మందితో వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేస్తారు. మాయగాళ్లే వేర్వేరు పేర్లతో ఆ గ్రూపులో సభ్యులుగా చేరుతారు. తమ పెట్టుబడికి రెట్టింపు లాభం వచ్చిందంటూ పోస్టులు చేస్తారు. బాధితులను ఈ బెట్టింగ్ యాప్స్‌లో పెట్టుబడి పెట్టించి చివరకు మోసం చేస్తుంటారు. అందువల్ల వీటిపై అప్రమత్తంగా ఉండాలని పోలీసులు కోరుతున్నారు.

# వేడెక్కిన రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి




హయాంలో అధికారం చెలాయించి, ఇప్పుడు మళ్లీ నియోజకవర్గంలో పెత్తనం చేసేందుకే కాంగ్రెస్‌లో చేరారంటూ సంజయ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ ఎమ్మెల్సీ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తాజాగా స్పందించారు. తాను కాంగ్రెస్ సభ్యత్వం తీసుకోలేదని, ప్రభుత్వంతో కలిసి పనిచేస్తానంటే జీవన్ రెడ్డికి ఎందుకంత ఉలికిపాటో అర్థం కావడం లేదని కౌంటర్ ఇచ్చారు. జీవన్ రెడ్డికి ఎందుకంత అసహనమో తెలియడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీలో జీవన్ రెడ్డికి ఓ న్యాయం.. మిగతా వారందరికీ మరో న్యాయమా? అంటూ ప్రశ్నించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు బీఆర్ఎస్ నేతలకు ఆయన కండువా కప్పలేదా? అంటూ ఎమ్మెల్యే ప్రశ్నించారు. తన వెంట తిరిగి అనుకూలంగా పని చేసిన బీఆర్ఎస్ సర్పంచులు, ఎంపీటీసీలు, డీసీసీ ఛైర్మన్లు సహా చాలా మందిని కాంగ్రెస్‌లో జీవన్ రెడ్డి చేర్చుకున్నారంటూ ఆరోపించారు. తాను చేస్తే ఒప్పు.. మిగతా వాళ్లు చేస్తే తప్పన్నట్లు ఆయన మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. తనకు ఇవే చివరి ఎన్నికలని జీవన్ రెడ్డి చెప్పారని, మరి మీ స్థానంలో కొత్త నాయకత్వం రావొద్దా? అంటూ సూటిగా ప్రశ్నించారు.

# 19 ఏళ్ల యువతిపై 23 మంది గ్యాంగ్ రేప్

మొదటిపేజీ తరువాయి

పలు హోటళ్లు తిప్పుతూ ఈ అఘాయిత్యం చేశారు. నిందితుల్లో ఆరుగురిని పోలీసులు అరెస్టుచేశారు. మార్చి 29న బాధితురాలు కొంత మంది స్నేహితులతో కలిసి బయటకు వెళ్లారు. తిరిగి రాకపోవడంతో ఈ నెల 4వ తేదీన పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. దీంతో ఆమెను పోలీసులు రక్షించారు. అప్పుడు అత్యాచారం గురించి ఆమె చెప్పలేదు. కానీ 6వ తేదీన ఆమె కుటుంబ సభ్యులు సామూహిక అత్యాచారంపై ఫిర్యాదు చేశారు. దీంతో వివరాలను పోలీసులకు ఆ యువతి వెల్లడించింది. తనను పలు హోటళ్లకు, హుక్కా బార్లకు తిప్పుతూ అత్యాచారానికి పాల్పడ్డారని తెలిపారు. దర్యాప్తు జరిపిన పోలీసులు 11 మంది గుర్తుతెలియని వ్యక్తులు, 12 మంది తెలిసిన వ్యక్తులపై కేసులు పెట్టారు. వారిలో ఆరుగురు పోలీసులకు చిక్కారు.

# ఎయిర్‌పోర్టు పనులు త్వరలో పూర్తి చేస్తాం

బిల్డింగ్ 60 శాతం, ఏటిసి 72 శాతం, ఇతర బిల్డింగ్స్ 43 శాతం చేశామని చెప్పారు. ఎయిర్ పోర్ట్‌కు యాక్సిస్ రోడ్లు కూడా 37 శాతం పూర్తయ్యాయని చెప్పారు. తొమ్మిది నెలల్లో 29 శాతం నుంచి 71 శాతానికి తీసుకువచ్చామన్నారు. త్వరలో దేశవ్యాప్తంగా మూడు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు అందుబాటులోకి రానున్నాయని.. అందులో భోగాపురం ఒకటి కావటం గర్వకారణమని చెప్పుకొచ్చారు త్వరలో తాజ్ సంస్థ హోటల్ నిర్మాణం చేయనుందని తెలిపారు. 3.8 కిలోమీటర్ల మేర పెద్ద రన్ వే నిర్మాణం భోగాపురంలో జరుగుతోందన్నారు. ఎయిర్ పోర్ట్ పనులు సంతృప్తిగా ఉన్నాయని అన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల ఇప్పుడు సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. తిరుమల వెంకటేశ్వర స్వామివారి ఆలయంపై ఇటీవల ఎగిరిన విమానాలు తమ శాఖకు చెందినవి కాదని.. ఆ విమానాలు రక్షణ శాఖకు చెందినవన్నారు. వారితో సంప్రదించి మరోసారి ఆలా జరగకుండా చేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

కాగా.. భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు శరవేగంగా సాగుతున్నాయి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు అని నామాకరణం చేశారు. జీఎమ్మార్ సంస్థ మొదటి విడత కింద రూ.4,650 కోట్లతో భోగాపురం విమానాశ్రయ పనులు చేపట్టింది. 2026 జూన్ నాటికి పూర్తి చేస్తామని ఆ సంస్థ ప్రకటించినప్పటికీ జనవరి నాటికే పూర్తి చేయించాలన్ దృఢనిశ్చయంతో ఉంది ప్రభుత్వం. మొత్తం 2203 ఎకరాల్లో భోగాపురం పనులు చేపట్టాగా.. అదనంగా మరో 500 ఎకరాల భూమిని కేటాయించాలని ప్రభుత్వాన్ని జీఎంఆర్ కోరగా అందుకు సర్కార్ అంగీకారం తెలిపింది. భోగాపురం ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వస్తే రాష్ట్ర అభివృద్ధికి ఎంతగా ఉపయోగపడుతుందనేది ప్రభుత్వ ఆలోచన. ఈ ఎయిర్‌పోర్టు ఉత్తరాంధ్ర అభివృద్ధిగా ఊతంగా నిలువనుంది. అలాగే విమానాశ్రయం రహదారి కోసం భోగాపురం మండలంలోని నాలుగు గ్రామాల పరిధిలో 60.8 ఎకరాలను సేకరించారు. ఎన్‌హెచ్ 16 నుంచి విమానాశ్రయం వరకు అనుసంధాన రహదారిని నిర్మించనున్నారు.

# దోషులకు ఉరే సరి



మొదటిపేజీ తరువాయి

వ్యవధిలో దిల్‌సుఖ్‌నగర్ 107 బస్టాండ్, సమీపంలోని ఏ1-మిర్చీ సెంటర్ వద్ద రెండు భారీ పేలుళ్లు జరిగి, 18 మంది దుర్మరణంపాలయ్యారు. మరో 131 మందికి గాయాలయ్యాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రియాజ్ భత్కల్ ఇప్పటికీ పరారీలో ఉండగా.. ఏ-2 నుంచి ఏ-6 వరకు ఉన్న ఐదుగురికి ఎన్ఐఏ కోర్టులో మరణశిక్ష ఖరారైంది. 157 మంది సాక్షులను విచారించాక.. ఎన్ఐఏ కోర్టు ఈ తీర్పునిచ్చింది. దాంతో దోషులు ఆ తీర్పును హైకోర్టులో సవాల్ చేస్తూ.. పిటిషన్ దాఖలు చేశారు. అదే సమయంలో ట్రయల్ కోర్టు కూడా తన తీర్పును హైకోర్టుకు రిఫర్ చేసింది.

ఈ రెండు పిటిషన్లపై జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ శ్రీసుధ ధర్మాసనం 45 రోజులపాటు సుదీర్ఘ విచారణ చేపట్టింది. "ఈ కేసులో నిందితులకు మరణ శిక్ష విధించడానికి ట్రయల్ కోర్టు అన్ని వాస్తవాలను, పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించాకే.. ముగింపునకు వచ్చింది. ఈ కోర్టు సైతం స్వతంత్రంగా నిందితుల తరఫు వాదనలను, ఆయా సాక్షుల వాంగ్మూలాలను కూలంకషంగా పరిశీలించింది. ప్రతి సాక్షి వాంగ్మూలాన్ని సరైన పద్ధతిలో రికార్డు చేశారు. దోషులకు మరణశిక్షను విధించడానికి సరైన కారణాలను ట్రయల్ కోర్టు ఎలాంటి లోపాలు లేకుండా, కచ్చితంగా రికార్డు చేసింది. ట్రయల్ కోర్టు ఉరిశిక్ష విధించడంలో చూపిన విచక్షణను, నిర్దేశించుకున్న కారణాలను, చేసిన కసరత్తును పరిశీలించిన తర్వాత.. ఆ తీర్పు ఏకపక్షం, అసమంజసం అని చెప్పడానికి వీలులేదన్నది మా అభిప్రాయం. పరిస్థితులను సరైనరీతిలో ఆవిష్కరించడానికి సమగ్రమైన, ఉదారవాద కోణంలో ప్రయత్నం చేశాం. దోషుల్లో పరివర్తనకు సంబంధించి ప్రభుత్వ ఏజెన్సీలతోపాటు మానసిక నిపుణులు ఇచ్చిన నివేదికలను సైతం క్షుణ్ణంగా పరిశీలించాం.

ఎలాంటి భిన్నాభిప్రాయాలు లేకుండా మరణ శిక్షను ధ్రువీకరించడానికి ఇది సరైన కేసు" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. సీఆర్‌పీసీ సెక్షన్ 366 ప్రకారం ట్రయల్ కోర్టు గరిష్ఠ శిక్ష అయిన మరణ శిక్షను విధిస్తే.. దాన్ని హైకోర్టు ధ్రువీకరించాల్సి ఉంటుంది. అందులో భాగంగానే 2016లో ట్రయల్ కోర్టు తన లేఖ ద్వారా 'మరణ శిక్ష'ను ధ్రువీకరించాలని కోరినట్లు ధర్మాసనం వివరించింది. "సమగ్ర చర్చ తర్వాత నిందితుల్లో సంస్కరణ తేవడానికి లేదా పునరావాసం కల్పించడానికి ఎక్కడా చిన్న అవకాశం కూడా కనిపించడం లేదు. ఈ పరిస్థితుల్లో ఉరిశిక్షను జీవితఖైదుగా మారిస్తే ఆ ప్రయాస నిష్ఫలంగా మారితుంది. ట్రయల్ కోర్టు తీర్పులో మేం జోక్యం చేసుకునే విధంగా అప్పీలు దారులు ఒక్క కారణాన్ని కూడా చూపలేకపోయారు. ఇక మరణ శిక్షను ఖరారు చేయడం తప్ప మరో అవకాశం లేకుండా పోయింది. అందుకే.. ఐదుగురికి మరణ శిక్షను ఖరారు చేస్తున్నాం" అని వ్యాఖ్యానించింది.

# వక్ఫ్ సవరణ చట్టం అమల్లోకి వచ్చింది

మొదటిపేజీ తరువాయి

నోటిఫికేషన్ జారీ చేసింది. పార్లమెంటు ఉభయ సభల నుంచి ఆమోదం పొందిన ఈ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. దీంతో వక్ఫ్ సవరణ బిల్లు చట్టంగా మారింది. ఈ చట్టాన్ని నేటి నుంచి అమల్లోకి తీసుకువస్తున్నట్లు కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా తెలియజేసింది. మరోవైపు, ఈ వక్ఫ్ చట్టంపై కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనికి సంబంధించి మొత్తం 15 పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు ఈ నెల 16న విచారణ చేపట్టనుంది. కేంద్ర ప్రభుత్వం కూడా కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. తమ అభిప్రాయాలు తెలుసుకోకుండా ఎలాంటి ఆదేశాలు జారీ చేయవద్దని సుప్రీంకోర్టును కోరింది.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

- విద్యార్థుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు
- బొల్లారం మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కొలాన్ రోజా బాల్ రెడ్డి
- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు




తొలిఅడుగు, బొల్లారం : విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆవిధంగా పట్టుదలతో చదువు పట్ల శ్రద్ధ వహించాలని బొల్లారం మున్సిపల్ మాజీ చైర్మన్ కొలాన్ రోజా బాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం బొల్లారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. కాగా ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే మంచి లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని కృషి చేయాలన్నారు. తల్లిదండ్రుల కలలను నిజం చేయాలన్నారు. ప్రపంచంలో చదువుకు మించిన గొప్ప ఆయుధం మరేది లేదన్నారు. ప్రతీ ఒక్క విద్యార్థి పట్టుదలతో మంచి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మంచి విజ్ఞానాన్ని సంపాదించి సమాజానికి గొప్ప సేవ చేసే ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని అన్నారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. మంచి సమాజం తయారు కావాలంటే తరగతి గదిలో చదివే విద్యార్థుల మీదనే ఆధారపడి ఉందని పేర్కొన్నారు. చదువును నిర్లక్ష్యం చేయకూడదని అలాగే క్రీడల్లోనూ రాణించాలన్నారు. తమ తమ అభిరుచులకు అనుగుణంగా విద్యార్థులు ఇష్టంతో లక్ష్యాన్ని చేధించాలని అన్నారు. అంతకు ముందు కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్, బ్యాగులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం సీఐ రవీందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగిలాల్, మాజీ వార్డు మెంబర్ శారదా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీసులపైకి దూసుకొచ్చిన లారీ

- ఒక కానిస్టేబుల్ మృతి, ఇద్దరికి గాయాలు - మియాపూర్ లో ఘటన







తొలిఅడుగు, మియాపూర్ : లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసు ఒకరు మృతి చెందగా మరో ఇద్దరు గాయాలపాలైన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. వేగంగా వచ్చిన లారీ ట్రాఫిక్ భూత్ ను డీకొట్టడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న ముగ్గురు గాయపడ్డారు. కాగా అందులో ఒకరు చికిత్స పొందుతూ సింహాచలం అనే కానిస్టేబుల్ మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. మరో ఇద్దరు తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి మియాపూర్ ట్రాఫిక్ సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి మియాపూర్ మెట్రో స్టేషన్ పిల్లర్ నెంబర్ 600 యూ-టర్న్ వద్ద నో ఎంట్రీ డ్యూటీల కోసం రాజ వర్ధన్ పీసీ 4838, వికేందర్ పీసీ 5134, సింహాచలం హెచ్ జీ 1093 విధులు నిర్వహిస్తున్నారు. అయితే రాత్రి 10:25 గంటల సమయంలో సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం మోమిన్ పేటకు చెందిన కె. శ్రీనివాస్ (35) కూకట్ పల్లి భరత్ నగర్ నుండి వస్తున్న లారీ (ఏపీ 15 వై 4069) మియాపూర్ మెట్రో స్టేషన్ కు చేరుకునే సమయంలో పిల్లర్ నంబర్ 600 వద్ద ఉన్న కూకట్‌పల్లి రోడ్డు నుండి మియాపూర్ మెట్రో స్టేషన్ కు చేరుకునే సమయంలో డ్రైవర్ వాహనాన్ని వేగంగా, నిర్లక్ష్యంగా నడిపాడు. దీంతో ట్రాఫిక్ గొడుగును ఢీకొట్టడంతో అది ఎగిరి ట్రాఫిక్ విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు సింహాచలం, రాజ వర్ధన్, వికేందర్ పై పడింది. ఈ ఘటనలో సింహాచలం తలకు తీవ్ర గాయం అయింది. మరో కానిస్టేబుల్ రాజ వర్ధన్ కుడి భుజానికి గాయమైంది. వికేందర్ కు స్వల్ప గాయాలయ్యాయి. వారిని వెంటనే మదీనాగూడలోని శ్రీకర ఆసుపత్రికి తరలించారు. తర్వాత మెరుగైన చికిత్స కోసం గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. తలకు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ కానిస్టేబుల్ సింహాచలం మరణించారు. ఈ ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జమ్మికుంట పట్టణంలో పరిశుధ్య కార్మికున్ని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

- ఆర్టీసీ బస్సు డ్రైవర్ల నిర్లక్షయంతో ప్రమాదం
- పారిశుధ్య కార్మికులకు రక్షణ కరువు
- ఇష్టానుసారంగా ఆర్టీసీ బస్సులను అధిక వేగంతో నడుపుతున్నారు హుజురాబాద్ డిపో డ్రైవర్లు
- ఈ ప్రమాదాల వలన ఎంతమంది ప్రాణాలు పోవాలి పట్టించుకోని అధికారులు
- పట్టాన పరిధిలోకి వాహనాలు రాగానే వేగాన్ని తగ్గించే విదంగా పోలీస్ లు చెర్యలు తీసుకునేనా
- రోడ్డుపై నడవలనంటేనే భయంతో వణికిపోతున్న జనాలు





తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 08 : జమ్మికుంట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో జమ్మికుంట మున్సిపల్ పారిశుధ్య కార్మికున్నీ ఢీకొన్న బస్సు . స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జమ్మికుంట పట్టణంలో పరిశుధ్య కార్మికుడు రోడ్డు ఊడుస్తున్న క్రమంలో హుజురాబాద్ నుంచి జమ్మికుంట బస్టాండ్ లోకి వస్తున్న ఆర్టీసీ బస్సు %ూ 02 % 0339 నెంబర్ గల బస్సు డ్రైవర్ నిర్లక్షయంతో కనీసం హారాన్ కూడా చేయకుండా పారిశుధ్య కార్మికుడు జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల అంబెద్కర్ కాలనీ కి చెందిన గుల్లి సమ్మయ్య ను ఢీకొట్టాడు వెంటనే స్థానికులు హుటాహుటిన పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు వైద్యులు స్థానిక ప్రజలు ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్షయం తోనే ఈ ప్రమాదం జరిగిందని పెనుప్రమాదం తప్పింది అని తెలిపారు.

# మంద కృష్ణ మాదిగ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న శిరీష అకినపల్లి

తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 08 : లక్షల డప్పులు వేల గొంతుల సాంస్కృతిక కార్యక్రమం కోసం విలువైన సమయం వెచ్చించి ఎంతో శ్రమించిన లికళానేతలందరితో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆత్మీయ సమావేశం హైదరాబాద్ శివారులో గల మేడ్చల్ మండలం నూతనకల్ గ్రామ పరిధిలోని ఐఆర్ఏ ఫార్మ్ హౌస్ లో జరిగింది.. ఈ కార్ర్యమానికి హుజూరాబాద్ డివిజన్ ఇన్చార్జి గా వ్యవహరించిన శిరీష పాల్గొని ,గత 30 సంవత్సరాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసి వర్గీకరణ సాధించిన మందకృష్ణ గారిని ఘనంగా సన్మానించి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పార్టీ సిల్వర్ జూబ్లీ సంబరాల నిర్వహణ పైన కేటీఆర్ కామెంట్స్



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 08 : వరంగల్ ఎల్కతుర్తిలో ఎలాంటి ట్రాఫిక్ లేకుండా.. ప్రజలకు ఇబ్బంది కాని ప్రాంతంలో సభ నిర్వహణ జరుగుతుంది. 1200 ఎకరాల్లో పార్కింగ్‌తో పాటు సభ ఏర్పాట్లు అన్ని ఘనంగా జరుగుతున్నాయి తెలుగునాట విజయవంతంగా 25 ఏళ్లు పూర్తి చేసుకున్న రెండు పార్టీలు తెలుగుదేశం, బీఆర్ఎస్ మాత్రమే అందుకే ఏడాదిపాటు సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు చేస్తాం ఆర్టీసీ ద్వారా 3000 బస్సుల కోసం విజ్ఞప్తి చేశాను ఆర్టీసీ సూత్రప్రాయంగా అంగీకరించింది. 27వ తేదీ ఆదివారం కావడం విద్యార్థులకు సెలవులు ఉండటం ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగవు మా పార్టీ చరిత్రలో ఈ సమావేశం ఒక పెద్ద మీటింగ్ అవుతుంది. బహిరంగ సభ తర్వాత విద్యార్థి , కార్యకర్తల సభ్యత్వ నమోదు చేస్తాం. సభ్యత్వ నమోదు పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతుంది. సభ్యత్వ నమోదు తర్వాత అధ్యక్ష ఎన్నిక జరుగుతుంది. రాష్ట్ర కమిటీలతో పాటు జిల్లా కమిటీలను ఇతర కమిటీలను వేసుకుంటాం. ఆ తర్వాత జిల్లాల వారీగా కార్యకర్తల శిక్షణ సమావేశాలు ఉంటాయి . ప్రతినెల ఒక్కొక్క కార్యక్రమాన్ని నిర్వహించేలా 12 నెలలపాటు కొనసాగేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నాం. ప్రభుత్వం గతంలో మా పార్టీ సమావేశాలకు అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టింది. ఈ బహిరంగ సభకు కూడా అనుమతులు ఇవ్వకుంటే కోర్టును ఆశ్రయించి అనుమతి పొందుతాం .

# జూలూరుపాడులో చేరుకున్న ప్రభుత్వవిద్యార్థుల యూనిఫామ్ లు.!



తొలిఅడుగు, జూలూరుపాడు : ఏప్రిల్ 08 : మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించిన యూనిఫాం క్లాత్ లు ఈరోజు మండల విద్యా వనరుల కేంద్రం నికి చేరుకున్నాయి. ప్రభుత్వం విద్యా సంవత్సరం విద్యా సంవత్సరం పున ప్రారంభం రోజునే విద్యార్థులకు యూనిఫామ్ అందించాలన్న సదుద్దేశంతో ముందుగానే యూనిఫామ్ లను మండల విద్యా వనరుల కేంద్రానికి పంపించడం జరిగిందని ఎంఈఓ జుంకీలాల్ పేర్కొన్నారు. ఈ యూనిఫామ్ క్లాత్ ను ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి, ఎం ఈ ఓ జుంకీలాల్ చెతుల మీదగా ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేసి అనంతరం వారి వద్ద నుండి పాఠశాల పరిధిలోని %ూు+% గ్రూపు సభ్యుల ద్వారా కుట్టించి విద్యార్థులకు అందించడం జరుగుతుందని ఎంఈఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరస్వామి, లక్ష్మణ్ ఐఇఆర్పి శ్రీను, ఎం ఐ ఎస్, సి సి ఓ, సి ఆర్ పి లు, పాల్గొన్న.

## నాగేంద్రమా.. ఆర్థికంగా ఎదగాలమ్మా




తొలి అడుగు, ఏన్కూరు, ఏప్రిల్8 : ఏన్కూరు మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన టీ స్థాల్ ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి.. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తో కలిసి మంగళ వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బోణీ చేసిన ఎంపీ రఘురాం రెడ్డి.. ఆ స్థాల్ నిర్వాహకురాలు నాగేంద్ర తో మాట్లాడుతూ.. వ్యాపారం బాగా జరగాలని, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో..: స్థానిక కాంగ్రెస్ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

## అహ్మదాబాద్ లో ఏఐసీసీ సమావేశానికి రాష్ట్ర నాయకులతో కలిసి హాజరైన ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్

తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 08 : గుజరాత్ లోని అహ్మదాబాద్ వేదికగా నేటి నుంచి రెండు రోజుల పాటు జరుగుతున్న అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) కీలక సమావేశాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు, తో పాటు హాజరైన ఎంపీ, మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్. మహాత్మా గాంధీ కాంగ్రెస్ పార్టీ కి అధ్యక్షుడిగా ఎన్నికై 100 సంత్సరాలు పూర్తయిన సందర్భంగా....దాదాపు ఆరు దశాబ్ధాల తర్వాత గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ ఈ జాతీయ సమావేశాన్ని నిర్వహిస్తోంది. దేశవ్యాప్తంగా దాదాపు 2,000 మందికి పైగా పార్టీ నాయకులు ఈ సమావేశాలకు హాజరావుతున్నారు.

## జమ్మికుంట పట్టణం లో కస్టమర్లతో దురుసుగా ప్రవర్తిస్తున్న స్నేహ చికెన్ మార్కెట్ స్టోర్ యాజమాన్యం, పట్టాన ప్రజలకు ఇబ్బందులు

తొలిఅడుగు, జమ్మికుంట, ఏప్రిల్ 08 : జమ్మికుంట పట్టణంలో స్థానికులు తెలిపిన వివరాలప్రకారం స్నేహ చికెన్ మార్కెట్ షాపులో యాజమాన్యం చికెన్ మార్కెట్ కి వచ్చే కస్టమర్లతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఇష్టానుసారం మాటలను వదులుతున్నారని మీకు ఇష్టంఉంటే తీసుకో లేకపోతే లేదు అనే ధోరణిలో వ్యవహరిస్తున్నారు మరియు షాపులో %బజూ% బీహార్ ఒర్రిస్సా రాష్ట్రాలకు చెందిన వారు ఉండడంతో వారి భాష అర్థంకాక గొడవలకు దారితీస్తున్న వైనం ఐనా పట్టించుకోని స్నేహ చికెన్ మార్కెట్ మేనేజర్ లు మరి ఇది ఎక్కడివరకు దారితీస్తుందో అని పట్టాన ప్రజలు వాపోతున్నరు .




# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ కమ్యూనిటీ కోఆర్డినేటర్



తొలిఅడుగు, జమ్మికుంట, ఏప్రిల్ 08 : జమ్మికుంట పట్టణంలో ఐకేపీ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు

ఐకేపీ కార్యాలయంలో విలేజ్ అసిస్టెంట్ ఆర్గనైజర్ గ విధులు నిర్వహిస్తున్న స్వప్న తనకు ఒక్క సంవత్స జీతం డబ్బులు 60000 రావాల్సి ఉండగా కోఆర్డినేటర్ సురేష్ ను 60000 చెక్కు ను అడగ్గా కోఆర్డినేటర్ సురేష్ 20000 రూపాయలు లంచం డిమాండ్ చేసాడు దీనితో మహిళా ఏసీబీ అధికారులకు పిర్యాదు చేసింది తరువాత ఏసీబీ అధికారులు పక్క ప్రణాళిక ప్రకారం దాడులను నిర్వహించగా కోఆర్డినేటర్ సురేష్ %జశ్శీ% స్వప్న దగ్గర 10000 లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు .

# రోజు రోజుకి ఉపాధి పని తగ్గిపోతుంది

**– బూర్గంపాడు మండలం ముసలమడుగు పంచాయతీ రామాపురం లో పనిచేస్తున్న ఉపాధి కార్మికుల్ని సందర్శణ**

తొలిఅడుగు, బూర్గంపాడు, ఏప్రిల్ 08 : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు వారు మాట్లాడుతూ 2023, 24 తో పోలిస్తే గత సంవత్సరంలో బాగా తగ్గిపోయాయి 2025 పని అందరికీ చూపించలేని పరిస్థితి ఉంది. పని ప్రదేశం 10 కిలోమీటర్ల దూరం పోవాల్సి వస్తుంది ఆటో చార్జీలు కి 80 రూపాలు పోతే కూలి 100 నుండి 120 మట్టికే పడుతుందని ఉపాధి కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు అంతేకాకుండా మంచినీళ్లు గాని టెంట్లు గానీ ఇతర సదుపాయం సహకారం కూడా అధికారులు అందించటం లేదని ప్రభుత్వం నిర్ణయించిన 300 రూపాయలన్నా ఇవ్వాలనీ అన్నారు పెరుగుతున్న దారులకి మేము అందుకోలేక పోతున్నామని మూలిగే నక్క పైన తాటికాయ పడ్డట్టుగామళ్లీ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఈరోజు మంగళవారం నుండి 50 రూపాయలు గ్యాస్ రేటు పెంచారు డీజిల్ పెట్రోల్ కు రెండు రూపాయలు పెంచారు. ప్రజలు కొనలేని పరిస్థితి పనిచేసిన పనికి గిట్టుబాటు రేటు లేదు అందుకు వ్యవసాయ కార్మికులు రైతులు వ్యాపారస్తులు అందరూ కలిసికట్టుగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని రానన్న కాలంలో పెద్ద ఎత్తున సామాన్య ప్రజలు బతికే పరిస్థితి లేదని అన్నారు



ప్రపంచవ్యాప్తంగా సమురు ధరలు నామమాత్రంగానే ఉన్నాయి కానీ మన దేశంలో విపరీతంగా నిత్యవసర సరుకులు ధరలు పెంచుతున్నారని భారతదేశంలోనే 2011 నుండి ఏకధాటిగా రేట్లు పెంచుతూ సామాన్య ప్రజల యొక్క నడ్డి ఇరుస్తున్న మోడీ ప్రభుత్వం ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు %ూఖ%అబిదా మహిళా సంఘం మండల కార్యదర్శి పాపినేని సరోజన బత్తుల ద్రౌపతి మీనా సాధికా బత్తుల శ్రీను రావుల పెల్లి ఈశ్వరయ్య బాబ్జి, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జై బాపు, జై భీమ్ ,జై సంవిధాన్.!

**అన్నపురెడ్డిపల్లి ఇంచార్జ్ మరియు లిజూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్**

తొలి అడుగు, జూలూరుపాడు ఏప్రిల్ 8 : భారతదేశం నేడు విస్తృత పరిస్థితులను ఎదుర్కొంటుంది, గత పది ఏళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బ తీస్తూ అప్రజాస్వామిక పాలన సాగిస్తుంది , ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆదిపత్యంలోకి తీసుకొని ప్రజాస్వామ్యస్ఫూర్తిని కాలరాస్తుంది, అందుకే భారత రాజ్యాంగాన్ని కాపాడదాం, మనకు శాంతి, సిద్ధాంతాలను అలవారిచ్చిన మహాత్ముని స్మరించుకుందాం, రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుందాం, అందుకే జై బాబు జై భీమ్ జై సమిధన్ నిదానంతో ఉద్యమిద్దాం, ఈ కార్యక్రమంలో లిఅశ్వరావుపేట నియోజవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు జారే అదినారాయణ గారు, (అన్నపురెడ్డిపల్లి ఇంచార్జ్) మరియు జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ గారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొండపాటి శ్రీనివాసరావు (వాసు) , ఓబీసీ మండలం అధ్యక్షులు ఆర్కే నాయుడు, లచు నాయక్,మెంతుల కృష్ణ



,మిరియాల కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మండలం యూత్ కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభోత్సవం

తొలిఅడుగు, జమ్మికుంట ఏప్రిల్ 08 : జమ్మికుంట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆద్వర్యంలో జరిగిన యూత్ కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూబీ యూత్ కాంగ్రెస్ కార్యాలయం ఏర్పరచిన బుడిగె శ్రీకాంత్ ను మరియు మండల కమిటీని అభినందించారు. కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ ఒక కుడి భుజం లాంటిదని తెలియజేశారు కాంగ్రెస్ పార్టీకి యువకులే పట్టుకొమ్మలని, పార్టీకి యూత్ సేవలు కీలకం అని ఈ సందర్భంగా వారు అభివర్ణించారు. ఏఐసీసీ నుంచి మండల కమిటీ వరకు ఏ పిలుపు వచ్చిన సమర్థవంతంగా ఎదుర్కొని పార్టీ కార్యకలాపాలలో ముందుండి పార్టీని నడిపించే విధంగా, యూత్ కాంగ్రెస్ ఎప్పుడూ ముందుండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల కమిటీ, జిల్లా కమిటీ బాధ్యులు మరియు నియోజకవర్గ కమిటీ బాధ్యులు, వివిధ హెూదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యు ఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



### దళితబంధు రెండవ విడత నిధులను వెంటనే

# మంజూరు ప్రక్రియ మొదలుపెట్టాలని వినతి

తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 08 : గత కొన్నిరోజులుగా అన్ని మండలలో దళితబంధు యూనిట్ వెరిఫికేషన్ చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది ఒక ఇల్లంతకుంట మండలంలో తప్ప ఎక్కడ కూడా వెరిఫికేషన్ మొదలుపెట్టలేదు కావున హుజురాబాద్ టౌన్ లో ఉన్న బాధితులు అయోమయానికి గురవుతున్నారు వెంటనే యూనిట్ వెరిఫికేషన్ వేగవంతం చేసి గ్రౌండింగ్ మొదలుపెట్టలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అకినపల్లి ఆకాష్, శనిగరం తరుణ్, అంబాలా అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

అలుపెరుగని కమ్యూనిస్టు యోధుడు

నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి, ఏళ్ళతరబడి ఉద్యమాల్లో, అజ్ఞాత వాసంలో గడిపిన అలుపెరుగని కమ్యునిస్టు నిస్వార్థ పోరాట యోధుడు చంద్ర రాజేశ్వరరావు. కమ్యూనిస్టు పార్టీకి ఆరున్నర దశాబ్దాల పాటు వివిధ హెూదాల్లో సేవలందించిన నిబద్ధత కలిగిన మహా నేత రాజేశ్వరరావు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కి 28 సంవత్సరాల సుదీర్ఘ కాలం నేతృత్వం వహించిన రాజేశ్వరరావు జీవితం సైద్ధాంతిక నిబద్ధతకు, నిజాయితీకీ నిలువుటద్దం. చంద్ర రాజేశ్వరరావు భారత కమ్యూనిస్టు పార్టీ తొలితరం అగ్రనాయకుల్లో ఒకరు. పేరుకు తగినట్టుగానే ప్రత్యర్థులపై చంద్ర ప్రచండత్వం ప్రదర్శించేవారు. తెలంగాణ సాయుధ పోరాటయోధులతో మమేకమైన కమ్యూనిస్టు ఆయన. ఎంతటి వారితోనైనా తన అభిప్రాయాలను నిక్కచ్చిగా వెల్లడించేవారు. నెహ్రూ, ఇందిరాగాంధీలు తీసుకున్న నిర్ణయాల్లో ప్రజోపయోకరాలను సమర్థించినా, నిరంకుశ చర్యలను వ్యతిరేకించిన నిష్పక్షపాతి ఆయన. పీడిత, తాడిత జనోద్ధరణ కోసం ఎంతో ఉజ్వలమైన భవిష్యత్‌ను వదులు కుని కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించిన ఆయన పేదల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు. పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, తరిమెల నాగిరెడ్డి, నీలం రాజశేఖరరెడ్డి, తదితర పార్టీ అగ్రనాయకులతో కలిసి,దశాబ్దాల పాటు రాష్ట్రంలోనే కాక, దేశంలోని పలు ప్రాంతాల్లో కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేశారు. కృష్ణా జిల్లా చల్లపల్లి మండలంలోని మంగళాపురం గ్రామంలో 1914 జూన్ ఆరవ తేదీన పెద్ద భూస్వాముల కుటుంబంలో జన్మించిన రాజేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీలో చేరిన తరువాత ఆ భూస్వాములకు వ్యతిరేకంగా, భూమి లేని నిరుపేదల తరఫున దశాబ్దాలపాటు పోరాటం జరిపారు. రాజేశ్వరరావు ప్రాథమిక విద్యాభ్యాసం మంగళాపురంలో, సెకండరీ విద్య చల్లపల్లిలోనూ సాగింది. బందరు హిందూ స్కూలులో ఎస్సెస్సెల్సీ పూర్తిచేశారు. విద్యార్థి దశలోనే రాజేశ్వరరావు క్రీడాకారునిగా, పేదల పాలిట ఆత్మీయునిగా పేరొందారు. మహాత్మా గాంధీ పిలుపుపై సాగిన ఉప్పు సత్యాగ్రహంలో వలంటీర్‌గా పని చేశారు. యుక్తవయసులోనే విప్లవ భావాల పట్ల ఆకర్షితులయ్యారు. మహాత్మాగాంధీ ఉద్యమాల్లో పనిచేస్తున్నా, విప్లవ కిశోరాలైన భగత్‌సింగ్, రాజగురు, సుఖదేవ్ వంటివారి పట్ల ఆరాధనా భావాన్ని పెంచుకున్నారు. బెనారస్ హిందూ యూనివర్శిటీలో చదువుకుంటున్న రోజుల్లోనే ఆయన హిందూ, ముస్లిం ఐక్యత కోసం ఎంతోకృషి చేశారు. కమ్యూనిస్టు నాయకులను ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం మీరట్ కుట్ర కేసులో ఇరికించి జైళ్ళలో పెట్టినప్పుడు వారు విడుదల చేసిన ప్రకటన రాజేశ్వరావును ఉత్తేజపర్చింది. వామపక్ష భావాలున్న విద్యార్థులందరినీ ఐక్యపర్చి సాటి విద్యార్థులతో కలిసి ఒక స్టడీ సర్కిల్‌ని ఏర్పాటు చేశారు. తరువాత అది 'యంగ్ కమ్యూనిస్టు లీగ్'గా అవతరించింది. బెనారస్ హిందూ యూనివర్శిటీలో చదువుకునే రోజుల్లోనే మతవాద, మితవాద వర్గాలను ధైర్యంగా ఎదుర్కొన్న ధీశాలి రాజేశ్వరరావు. తరచుగా ఘర్షణలకు దిగడం, కమ్యూనిస్టు వర్గానికి నాయకత్వం వహించడంతో బిఎస్సీ పూర్తి కాకముందే ఆయన యూనివర్శిటీ నుంచి టీసీ తీసుకుని బయటికి వచ్చారు. బెనారస్‌లో ఉండగానే ఆయన లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకు హాజరయ్యారు. జవహర్‌లాల్ నెహ్రూ సోవియట్ రష్యా సందర్శించి వచ్చిన తరువాత సోషలిజం, స్వాతంత్ర్య పోరాటంలో కార్మిక, కర్షక పాత్ర, వర్గ సంఘాలు, వర్గ పోరాటాల పేరిట రాసిన వ్యాసాలు రాజేశ్వరరావును విశేషంగా ఆకర్షించాయి.అదే సందర్భంలో ఆయన మహాత్మా గాంధీని కలిసిన విద్యార్థి బృందంలో ఉన్నారు. తరువాత ఆయన విశాఖలో మెడిసిన్‌లో చేరినా, ఆయన కమ్యూనిస్టు భావాల ప్రచారానికి నిడమర్తి ఉమారాజేశ్వరరావు ప్రభృతులతో కలిసి స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేశారు. కమ్యూనిస్టు భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేశారు. ఉద్యమంలో చురుకుగా పాల్గొనడం వల్ల ఆయన చదువు బెనారస్‌లోనూ, విశాఖలోనూ సవ్యంగా సాగలేదు. తండ్రి అభిమతానికి వ్యతిరేకంగా ఆయన సావిత్రమ్మతో వివాహాన్ని అతి నిరాడంబరంగా దండల మార్పుతో చేసుకున్నారు. వారి వివాహానికి ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు మద్దూరి అన్నపూర్ణయ్య పెళ్ళిపెద్దగా వ్యవహించారు. సావిత్రమ్మ కూడా భర్త మార్గంలోనే కమ్యూనిస్టు ఉద్యమం ప్రచారం కోసం జీవితాంతం కృషిచేశారు. వివాహానికి గుర్తుగా మెడలో వేసుకున్న గొలుసు రాయిని తీయించి ఎర్ర నక్షత్రాన్ని వేసుకోవడం ఆమె నిబద్ధతకు నిదర్శనం. పార్టీ నిర్ణయం మేరకు పూర్తి కాల కార్యకర్తగా పనిచేయడం కోసం ఆమె శాంతినికేతన్‌లో చదువు కోవాలనే ఆకాంక్షను బలవంతంగా అణగ దొక్కుకున్నారు. కృష్ణా జిల్లాలో కమ్యూనిస్టుపార్టీ విస్తరణకు రాజేశ్వరరావు దంపతులు విశేషంగా కృషిచేశారు. కార్మిక, కర్షక సంఘాలను ఏర్పాటు చేసి, మంగళాపురం కూలీల పోరాటానికి, చల్లపల్లి జమిందారు అక్రమాలపై ఉద్యమానికి నేతృత్వం వహించారు. కృష్ణాజిల్లా తిరువూరు తాలూకాలో నైజాం సరిహద్దున ఉన్న తునికిపాడుకు వచ్చిన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి ప్రభృతులు నైజాంలో పరిస్థితి గురించి వివరించారు. ఆ క్రమంలోనే రాజేశ్వరరావుకు.. ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, రామచంద్రారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చిర్రావూరి లక్ష్మీనరసయ్య ప్రభృతులు కూడా రావడంతో వారందరితో రాజేశ్వరరావుకు పరిచయాలు ఏర్పడ్డాయి. క్రమంగా తెలంగాణాలో అనేకసార్లు పర్యటించి తెలంగాణలో పార్టీ నిర్మాణానికీ, భువనగిరి ఆంధ్ర మహాసభ నిర్వహణకు తోడ్పడ్డారు. తెలంగాణా కమ్యూనిస్టు ఉద్యమ అగ్రనాయకులను సమన్వయ పర్చడంలో,సాయుధ పోరాటంలో కీలకపాత్ర వహించారు.భారత విప్లవోద్యమం గురించి స్టాలిన్‌తో చర్చించేందుకు అజయ్ ఘోష్, ఎస్ఏ డాంగే, బసవ పున్నయ్యలతో పాటు రాజేశ్వరరావు మాస్కో వెళ్ళారు. రాజేశ్వరరావు ఎంత పెద్ద నాయకుడైనా ఏమాత్రం అభిజాత్యాన్ని ప్రదర్శించకుండా, నిరంతరం ఏదో తెలుసు కోవాలనే తపనతో ఉండేవారు. పుచ్చలపల్లి సుందరయ్య పట్ల ఎంతో గౌరవం ఉన్నా, అవిభక్త కమ్యూనిస్టు పార్టీ చీలినప్పుడు ఆయన భారత కమ్యూనిస్టు పార్టీకి నేతృత్వం వహించారు. రాజేశ్వరరావు సిద్ధాంతాలతో ఏనాడూ రాజీ పడలేదు. ఇందిర ప్రభుత్వం తీసుకున్న ప్రగతి శీల చర్యలకు మద్దతు ఇస్తూనే, ఆమె నిరంకుశ పోకడలను తీవ్రంగా వ్యతిరేకించే వారు. 1970వ దశకంలో దేశవ్యాప్తంగా కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యంలో సాగిన భూఆక్రమణ ఉద్యమం పార్టీ ప్రతిష్ఠను పెంచి, అందరి దృష్టిని ఆకర్షించింది.

# బండి సంజయ్‌ని నాయకులు విమర్శించడం విడ్డూరం

**- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని సిపిఎం నాయకులు విమర్శించడం పట్ల తీవ్రంగా ఖండించిన బిజెపి నాయకులు**

తొలిఅడుగు, రాజన్న సిరిసిల్ల ఏప్రిల్ : 08 స్థానిక ఎంపీ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ని సిపిఎం నాయకులు విమర్శించడం తీవ్రంగా ఖండిస్తున్నామనీ బీజేపీ నాయకులు అన్నారు.

ఈ సందర్భంగా బీజేపి నాయకులు మాట్లాడుతూ.. సిఐటియు కార్మిక సంఘం నిరసనలో భాగంగా దీక్షా శిబిరాన్ని టిఆర్ఎస్ నాయకులు దగ్గరుండి నడిపించడం విడ్డూరంగా ఉందని అన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ కాలంలో స్థానిక ఎమ్మెల్యే మంత్రి కేటీఆర్ ఏ ఒక్కరోజు అయినా కార్మికులతో, అలాగే చిన్న కుటీర పరిశ్రమ యజమానులతో ఒక్క మీటింగ్ అయిన ఏర్పాటు చేశాడా, కూలి విషయం చర్చించాడా అని నిలదీశారు.గత ప్రభుత్వం కేటీఆర్ %దీ=వా% పట్టణ స్థానిక 10 మంది పెద్ద యజమానులు వారి ప్రయోజనాల గురించి ఆలోచించాడు అని ఆ పదిమంది ఆర్థికంగా ఎదగడానికి ఆలోచించాడు తప్ప ఏనాడు కార్మికులు చిన్న కుటీర పరిశ్రమ యజమానుల కోసం ఆలోచన చేయకపోవడం శోచనీయమని తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించిన తర్వాత

సిరిసిల్లలో వస్త్ర పరిశ్రమ కుప్పకూలిన సంగతి మన అందరికీ తెలిసిన విషయమే 10 సంవత్సరాల కాలంలో

వస్త్ర పరిశ్రమకు శాశ్వత జీవోలు తీసుకురాలేదని, కార్మికులకు శాశ్వత ఉపాధి పరిష్కారం చూపెట్టలేకపోయారని అన్నారు.ఇక్కడ కార్మిక మేలు చేసే సంఘం మాదే అని చెప్పుకుంటున్న సిఐటియు నాయకులు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రివర్యులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ ని విమర్శించడం విడ్డూరంగా ఉందని, ఇక్కడ ఉన్న కార్మిక సంఘం నాయకులు కార్మికుల క్షేమం కోరేవారు అయితే ఏ ఒక్కరోజు అయినా మన ఎంపీ కి ఇక్కడి సమస్యల మీద ఒక వినతిపత్రం ఇచ్చారా జేఏసీగా ఏర్పడి ఎంతో మంది నాయకులకు మీరు సమస్యల మీద వినతిపత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. కేంద్రమంత్రి అయిన మన ఎంపీ కి ఏ ఒక్కరోజు కూడా కార్మికుల సమస్యల మీద వినతి పత్రం ఇవ్వలేదని, వివరించలేదని అలాంటిది బండి సంజయ్ ని ఏ రకంగా మీరు విమర్శిస్తారని అన్నారు.అంతే కాకుండాతెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు అవుతున్న రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఒక్క మీటర్ గుడ్డ ఇప్పటికీ తయారు కాలేదని, కేంద్ర ప్రభుత్వం స్కూలు పిల్లలకు ఇస్తున్నటువంటి సర్వ శిక్ష అభియాన్ లో భాగంగా ఇప్పటికే మన సిరిసిల్లలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన (%=ఎవీ%) క్లాత్? ఉత్పత్తి చేయడం జరుగుతుందని అయినా ఇప్పుడు ఉన్న వస్త్ర పరిశ్రమ పరిస్థితులలో సంవత్సర కాలంగా సిరిసిల్లలో పవర్లు లూమ్ వార్పిన్ వైపని కార్మికులకు పనిలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, ఈ పది రోజుల్లో మహిళ స్వశక్తి సంఘాలకు చీరలు సంబంధించి యారను ఐదారు మంది యజమానులు తీసుకువచ్చి వచ్చి మొదలుకాగానే మీరు సమ్మె ప్రకటించడం చాలా బాధాకరం ఇంకా కొద్దిరోజులాగి అందరికీ మాలు వచ్చిన తర్వాత మూమెంట్ చూసి కార్మికుల కష్టాలను పూర్తిగా తెలుసుకున్న తర్వాత

జౌళి శాఖ అధికారులను యజమానులను కూలి విషయం అడుగుతే బాగుండని, సిరిసిల్ల విద్యుత్ డిపార్ట్మెంట్ వారు ఒకపక్క పాత కరెంటు బిల్లులు కట్టాలని చెప్పి కరెంటు కట్ చేయడం జరిగిందని, పెద్ద యజమానుల ఖరా?నాలు కరెంట్ బిల్లులు కట్టక దాదాపు బందే ఉన్నాయని ఈ పెద్ద కారా?నాల యజమానుల కోసమే ముందస్తుగా సమ్మెకు పోయినట్టుగా ఉందని అన్నారు.తెలంగాణ ప్రభుత్వానిక ఇక్కడున్నటువంటి జౌళి శాఖ అధికారులకు కలెక్టర్ కి విజ్ఞప్తి ప్రభుత్వం ఇస్తున్న ఆర్డర్లకు సంబంధించినటు వంటి విషయంలో ఇక్కడ ఉన్నటువంటి కార్మిక సంఘం నాయకులు వివిధ అనుబంధ రంగాలలో పనిచేస్తున్నటు వంటి ముఖ్య నాయకులను పిలిచి వారి బాధలు తెలుసుకొని వారి ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని చేనేత పవర్ లూమ్ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ వారి కుటుంబాలకు మేలు చేసే విధంగా మీరు అనుకూల నిర్ణయాలు తీసుకోవాలని చెప్పి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా చేనేత సెల్ కన్వీనర్ సుంచు ప్రకాష్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు

వాసు, సిరిసిల్ల పట్టణ ఉపాధ్యక్షులు ఊరకొండ రాజు, సిరిసిల్ల పట్టణ చేనేత సెల్ అధ్యక్షుడు తవుటం రాజలింగం, నాయకులు గజ్జెల్లి అశోక్, వేముల సురేష్, కోడం శ్రీనివాస్, మెరుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ మహాసభను అడ్డుకునేందుకే సిటీ పోలీస్ యాక్టు బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు.!

తొలి అడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 8 : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఈ నెల 27వ తేదీన జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభను అడ్డుకుందుకే ప్రభుత్వం సిటీ పోలీస్ యాక్టును నెలరోజుల పాటు అమలు చేసిందని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఆరోపించారు. జూలూరుపాడు మండలం మాచినేనిపేటతండాలో మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ నాయకుల మీద కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీలు అమలు చేయలేక, అడిగిన వాళ్ల మీద తన అక్కసును వెళ్లగక్కుతున్నాడని విమర్శించారు. ప్రశ్నించే గొంతులను నొక్కి పెడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం ప్రతిపక్ష నాయకులపై, బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు పెడుతూ పోలీసు వ్యవస్థను తన సొంత ఎజెండాకు వాడుకుంటున్నాడని ఆరోపించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఉద్యమకారులని, కేసులకు భయపడరని తెలిపారు. రజతోత్సవ సభ జరగకుండా సీఎం రేవంత్ రెడ్డి చేసే కుటిల ఎత్తులను తిప్పి కొడతామని హెచ్చరించారు. సిటీ పోలీస్ యాక్ట్‌ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# ఆర్థిక సహాయం అందించిన గజ్వేల్ %+నూ% పూర్వ విద్యార్థులు

తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 08 : తల్లి అనారోగ్యంతో మృతి, అండగా ఉంటాడనుకున్న తండ్రి మానసిక స్థితి బాగాలేక ముగ్గురు చిన్నారులు అనాథలయ్యారు. తినడానికి తిండి లేక,ఆర్థిక పరిస్థితి బాగాలేక కటిక పేదరికం ఆ కుటుంబాన్ని దరిద్రం కాటువేసింది. ఇక ముగ్గురు చిన్నారుల ఆలనాపాలనా చూసేందుకే అమ్మమే దిక్కయిన ఘటన గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్ లో చోటుచేసుకుంది.

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బాగ్లావెంకటపూర్ గ్రామానికి చెందిన దర్శనం నాగమణి,నర్సింలు దంపతులకు ముగ్గురు సంతానం. కాగా గజ్వేల్ లో అడ్డకూలీలుగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు.అయితే నాగమణికి ఆరోగ్యం బాగలేకపోవడంతో పలు ఆసుపత్రుల్లో చికిత్సలందించారు. చివరగా హైదారాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నాలుగు నెలల క్రితం మృతి చెందింది. దీంతో భార్య మరణం చూసిన నర్సింలు మానసిక స్థితి పాడైపోయింది ఇక. దీంతో సాఫీగా సాగే ఆ కుటుంబ మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఇటు చిన్నారులకు అండగా ఉండాల్సిన తండ్రి మానసిక స్థితి బాగాలేక, అటు తల్లి మరణంతో పిల్లలు ఆర్తనాదాలు అందరినీ కలవర పరిచాయి. ఇక మిగిలిన నాగమణి తల్లి వృద్ధురాలు చిన్నారుల ఆలనాపాలనా చూస్తుంది ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్ %+నూ% స్కూల్ 2010-2011 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు తమ వంతు ఆర్థిక సహాయం అందజేశారు.



# జనగామ జిల్లా కేంద్రంలోని నారాయణ హై స్కూల్ లో పదవ తరగతి పిల్లలకు వీడ్కోలు సభ



తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 08 : జనగామ జిల్లా కేంద్రంలోని నారాయణ హై స్కూల్ లో పదవ తరగతి పిల్లలకు వీడ్కోలు సభ పాఠశాల ప్రిన్సిపల్ ఫర్హానా మేడం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీజీఎం రిజ్వాన , ఇమ్రాన్ , ఆర్ ఐ శ్రీనివాస చారి , హై స్కూల్ కోఆర్డినేటర్ సాయి కృష్ణ , అకాడమిక్ డీన్ విక్రమ్ , ఏవో అన్వర్ , రీజినల్ సాఫ్ట్ స్కిల్స్ హెడ్ లక్ పతి , ఈ ఛాంప్స్ వైస్ ప్రిన్సిపల్ సుష్మ , ఈ కిడ్స్ వైస్ ప్రిన్సిపల్ శ్రీలేఖ , ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరే శ్రీనివాస చారి , ప్రిన్సిపల్ ఫర్హాన , విక్రమ్ మాట్లాడుతూ ఉన్నత విద్యలను అభ్యసించడంలో ఒడిదుడుకులను ఎలా ఎదుర్కోవాలో వివరించి, రాబోయే పదవ తరగతి పిల్లలకు మెలకువలను చక్కగా వివరించారు.

# రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తున్న బీజేపీ

- గ్రామస్థాయిలోనే బీజేపీ పతనం కాయం
- కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



తొలి అడుగు, చిన్నకోడూరు, ఏప్రిల్ 08 : గడచిన పార్లమెంటు సమావేశాల్లో బిజెపి కేంద్రమంత్రి అమిత్ షా ప్రపంచ దేశాల్లోనే గొప్పదైనటువంటి మన భారత రాజ్యాంగాన్ని అవమానించి రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేయడాన్నీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ పాదయాత్ర కు వచ్చిన కోర్డినేటర్లు సీనియర్ నాయకులు సాఖి ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షాబుద్దీన్ గార్లు ఖండించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గల్లి నుండి ఢిల్లీ వరకు రాజ్యాంగ పరిరక్షణ ధ్యేయంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త జై భీమ్ జై బాపు జై సంవిధాన్ అనే నినాదంతో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారు,బావి భారత ప్రధాని రాహుల్ గాంధీ గారు,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ గార్ల ఆదేశాల మేరకు చిన్నాకొడుర్ మండల పరిధిలో గత ఐదు రోజులుగా ప్రారంభమైన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ఈరోజు గాడి చర్లపల్లి, చౌడారం, మేడిపల్లి గ్రామాలు కలియతిరి గి రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న కుట్రను ప్రతి పౌరుడికి వివరిస్తూ దాన్ని ఎలా తిప్పి కొట్టాలో తెలియజేస్తూ సాగిపోవడం జరిగింది ఈ కార్యక్రమంలో చౌడారం గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టపర్తి చందు, మేడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మంద శ్రీకాంత్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి, మండల తిరుపతిరెడ్డి,అనిల్,ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు జయంత్, కాల్వ జగన్,నాయకులు మాసం శేషు, ఉడుత వేణు, మీసం రాకేష్, ఉడుత నాగరాజు,తాళ్లపల్లి రాజు, భాస్కర్, నక్క రాజు, కోలన్ గణేష్,ఎల్లారెడ్డి, హరిబాబు సలీం తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ పట్టణంలో అహిల్యా బాయి హెూల్కర్ గారి విగ్రహ ప్రతిష్ట..

- సామాజిక సమరసత వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆకుల నరేష్ బాబు గారి ఆధ్వర్యంలో..
- తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటి లోకమాత అహిల్యా బాయి హెూల్కర్ విగ్రహ ఎర్పాటు..



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 08 : తన జీవితమంతా ప్రజల బాగోగుల కోసం అర్పించారు ఇందోర్ మహారాణి, లోకమాత అహిల్యా బాయి హెూల్కర్ కాశీ విశ్వనాథుడి ఆలయాన్ని పునర్నిర్మించి దేశం నలుమూలలా ఎన్నో ఆలయాలను పునరుద్ధరించిన అహిల్యా బాయి హెూల్కర్ సనాతన ధర్మం కోసం వారు చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పిస్తున్నాం.. తన జీవితమంతా ప్రజల బాగోగుల కోసం అర్పించారు ఇందోర్ మహారాణి, లోకమాత అహిల్యా బాయి హెూల్కర్ కాశీ విశ్వనాథుడి ఆలయాన్ని పునర్నిర్మించి దేశం నలుమూలలా ఎన్నో ఆలయాలను పునరుద్ధరించిన అహిల్యా బాయి హెూల్కర్ సనాతన ధర్మం కోసం వారు చేసిన సేవలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.

# అవిడి కాలువ డ్రైన్ పూడిక తొలగింపు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



తొలి అడుగు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఏప్రిల్ 08 : అవిడి కొత్తపేట మండలం అవిడి గ్రామంలో గోరింకలకాలువలో కలిసి డ్రైన్ పూడిక తొలగింపు పనులకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడుతుందని అన్నారు.గత ప్రభుత్వ పాలనలో రైతులకు అన్యాయం జరిగిందని కనీసం కాలువలు,డ్రెయిన్లను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. రైతులకు అండగా ఉంటామని అందుకే రైతులకు ఉపయోగకరమైన పనులు కూటమి ప్రభుత్వం చేపడుతుందని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనగామ అమ్మ ఫౌండేషన్



తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 08 : కాన్రాజు ఉదయశ్రీ 13 వ పుట్టినరోజు తల్లిదండ్రులు శ్రీ శ్రీమతి కాన్రోజు నాగలక్ష్మి రవి షామీర్పేట గ్రామంలో ఉన్న రుద్రమదేవి ఓల్డ్ ఏజ్ హెూమ్ లో అన్నదానం బియ్యం నిత్యవసర సరుకులు అరటి పండ్లు పంపిణీ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించారు సందర్భంగా జనగాం అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ఈరోజు ఉదయ్ శ్రీ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం చేసిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమంలో రమేష్ కుర్మ రుద్రమదేవి ఆశ్రమ నిర్వాహకులు దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

# వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి రథోత్సవాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావ



తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ. ఏప్రిల్ 08 : ఆత్రేపురం కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి రథోత్సవాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు.కన్నుల విందుగా ఆలయ వీధులలో సాగిన ఈ రథయాత్రకు భక్తులు భారీగా తరలివచ్చారు.రథయాత్రలో భక్తులు పాల్గొని రథాన్ని దర్శించుకున్నారు.

# ఒలంపియాడులో సిల్వర్ మెడల్, ప్రశంసా పత్రం



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 08 : హుజురాబాద్ మండలంలోని పెద్దపాపయ్యపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి చదువుతున్న పాకాల సంజన జిల్లా స్థాయిలో మంగళవారం మ్యాథ్స్ ఒలంపియాడులో సిల్వర్ మెడల్, ప్రశంసా పత్రం సాధించడం జరిగింది. ఈ అవార్డును జిల్లాలోని 16 మంది విద్యార్థులకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అందజేశారు. ఈ సందర్భంగా పాకాల సంజనను మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు కృష్ణవేణి, ప్రధానోపాధ్యాయులు సి.హెచ్ అనురాధ, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు. పాకాల సంజనకు జిల్లా స్థాయిలో మ్యాథ్స్ ఒలంపియాడులో సిల్వర్ మెడల్, ప్రశంసా పత్రం అందజేస్తున్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ తదితరులు ఉన్నారు.

# సన్న బియ్యం పంపిణీ...



- రూ 13465 కోట్లతో కాంగ్రెస్ ప్రభుత్వ సాహసోపేత నిర్ణయం
- ప్రతి పేదోడు కన్న కలలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యం
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి

తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 08 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ సంక్షేమ పథకం కాదని, పేద వర్గాలకు ఒక వరం లాంటిదని సిద్దిపేట డిసిసి అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ లోని మాజీ వార్డు సభ్యులు గుంటుకు లక్ష్మి శ్రీనివాస్ గృహంలో రేషన్ సన్న బియ్యంతో వండిన అన్న%శీ% లబ్ధిదారులతో కలిసి బుజించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత వర్గాలు భుజించే సన్న బియ్యం పేద వర్గాలకు అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుండగా, దేశంలో సాహసోపేత నిర్ణయాలు తీసుకోవడం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే సాధ్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా రాష్ట్ర ఖజానాపై భారం పడుతున్నప్పటికీ రూ 13465 కోట్ల భారం పడుతున్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అయితే ఈ నెలాఖరులో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డుల పంపిణీ జరగబోతుండగా, మంచి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించి ఆశీర్వదించాలని చెప్పారు. దేశంలోనే తొలి ప్రయత్నంలోనే సీఎం రేవంత్ రెడ్డి వివిధ పథకాలను ప్రారంభించి సక్సెస్ అవుతుండడం ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నట్లు ఎద్దేవా చేశారు. దొడ్డు బియ్యం పంపిణీ దుర్వినియోగం అవుతున్నట్లు ఆరోపణల నేపథ్యంలో గొప్ప పథకాన్ని చేపట్టగా, అధికారం చేపట్టిన కేవలం 16 నెలల్లోనే సీఎం రేవంత్ రెడ్డి పేద వర్గాల దైవంగా నిలిచినట్లు స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని ఇప్పుడు చేసే సత్తా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని, ప్రజలను మభ్యపెట్టి మోసగించడం తమకు ఎన్నడూ వర్తించదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పేదోడు కన్న కలలను నిజం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు గుంటుకు ఆంజనేయులు,మల్లేశం ,మహేష్, సమీర్, మొనగారి రాజు,సుఖెందర్ రెడ్డి కరుణాకర్ రెడ్డి,అక్కారం యాదగిరి, వూడే%శీ% సారిక శ్రీనివాస్ రెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్,శివారెడ్డి, జంగం రమేష్ గౌడ్,సుబాస్ చంద్రబోస్,కొడకండ్ల అంజి యాదవ్ ,గిరిపల్లి లింగం, జహీర్,అమరెందర్ ,చెప్యాలశేఖర్, దాతర్ పల్లి లక్మణ్, జకీర్,జహంగీర్ ,బాలాగౌడ్ , షాహిద్, బాలు ,దప్పు గణేష్ ,పిట్ల నాగరాజు,అంగడి వెంకటి , మహిపాల్ రెడ్డి ,సాయికుమార్ ,తదితరులు పాల్గొన్నారు.

# రోజుకు ఎన్నిసార్లు అన్నం తినాలి..?



తొలిఅడుగు, : ప్రతిరోజూ అన్నం తినడం చాలా మందికి సాధారణమైన ఆహారపు అలవాటు. అయితే ఇది ఎక్కువసార్లు తీసుకోవడం వల్ల ఆరోగ్యపరంగా కొన్ని సమస్యలు తలెత్తవచ్చు. ముఖ్యంగా మధుమేహం, అధిక బరువు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలి. మనకు సాంప్రదాయంగా అన్నం ప్రధాన ఆహారంగా ఉంటుంది. దాదాపు ప్రతి భోజనంలోనూ అన్నం ఉంటూనే ఉంటుంది. అయితే రోజుకి ఎక్కువసార్లు అన్నం తినడం వల్ల శరీరానికి ఉపయోగాల కన్నా నష్టాలు ఎక్కువగా ఉంటాయని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా మధుమేహం, అధిక బరువు ఉన్నవారు దీనిపై శ్రద్ధ వహించాలి. అన్నం తినగానే శరీరంలో గ్లూకోజ్ స్థాయిలో వేగంగా పెరుగుదల చోటుచేసుకుంటుంది. ఇది గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువగా ఉండటం వలన జరుగుతుంది. అధిక గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న ఆహారం తరచూ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి అనియంత్రితంగా పెరగవచ్చు. ఇది మధుమేహాన్ని ఆహ్వానించడమే కాదు.. ఇప్పటికే ఉన్న వారికి ప్రమాదకరం. డయాబెటిక్ వ్యక్తులు రోజుకి మూడు సార్లు అన్నం తినడం వంటి అలవాట్లను కొనసాగిస్తే రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచడం కష్టమవుతుంది. అందువల్ల వారు న్యూట్రీషనిస్ట్ లేదా డాక్టర్లు సూచించిన విధంగా మాత్రమే అన్నాన్ని పరిమిత మోతాదులో తీసుకోవాలి. ఎక్కువ అన్నం తీసుకోవడం వల్ల ఇన్సులిన్ వృథా కావడం, గ్లూకోజ్ నిల్వలు పెరగడం జరుగుతుంది. అన్నం ఎక్కువగా తినడం వలన శరీరంలో కార్బోహైడ్రేట్లు అధికంగా నిల్వవుతాయి. శరీరం వాటిని శక్తిగా ఉపయోగించకపోతే కొవ్వుగా నిల్వ చేస్తుంది. ఇది పొట్ట చుట్టూ అధిక కొవ్వుగా మారుతుంది. కాలక్రమేణా ఇది స్థూలతకు దారి తీస్తుంది. పొట్ట పెరగడం అనేది ఆరోగ్యపరంగా చాలా సమస్యాత్మకమైన విషయం.ఆహారంలో అధికంగా అన్నం తీసుకుంటే శరీరానికి కావలసిన శక్తికి మించి క్యాలరీలు చేరతాయి. ఫలితంగా అదనపు బరువు వస్తుంది. అదనపు బరువు వల్ల మెటబాలిజం నెమ్మదిగా మారుతుంది. ఇది హార్మోన్ల అసమతుల్యత, గుండె సమస్యలు, థైరాయిడ్ సమస్యలు వంటి అనేక ఆరోగ్య సమస్యలకు మూలకారణం కావచ్చు. బలవంతంగా అన్నం మానేయాల్సిన అవసరం లేదు. అన్నం కూడా శరీరానికి శక్తిని అందించే ముఖ్యమైన ఆహారం. కానీ ఎక్కువ సార్లు తినకూడదు.

# కూటమి ప్రభుత్వం మైనారిటీల పట్ల కపట ప్రేమ కనబరుస్తుంది.

తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఏప్రిల్ 08 : మండపేట కూటమి ప్రభుత్వం మైనారిటీలపై కపట ప్రేమ కనబరుస్తుందని షేక్ అండ్ షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అలీ ఖాన్ బాబా అన్నారు. మంగళవారం మీడియా కు విడుదల చేసిన ప్రెస్ నోట్

లో పలు విషయాలు పేర్కొన్నారు. వక్ఫ్ బిల్లుకి అనుకూలంగా ఓటు వేయడం తో పాటు ముస్లిం మైనార్టీలకు ఎన్నికల హామీలుగా ఇచ్చిన రంజాన్ తోఫా, షాది ముబారక్ వంటి హామీలను విస్మరించడం బాధాకరమన్నారు. పథకాలు అమలు చేయకుండా రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల మీద కూటమి ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన నామినేటెడ్ పోస్టులలో రాష్ట్రవ్యాప్తంగా ఒకే ఒక్క మైనారిటీకి మార్కెట్ కమిటీ చైర్మన్ ఇవ్వడం అనేది మైనార్టీలకు ఎంత ప్రాధాన్యత కల్పించారో తేటతెల్లమవుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించి ఎంతోమంది పేద ముస్లింలను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించారన్నారు. అదే బాటలో గడిచిన 5 సంవత్సరాలలో వైసిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి 4% రిజర్వేషన్ కొనసాగిస్తూ 4 ఎమ్మెల్యేలు, 4 ఎమ్మెల్సీలు, ఒక డిప్యూటీ సీఎం, దేశంలోనే మొట్టమొదటిసారిగా మహిళకి శాసనమండలి డిప్యూటీ స్పీకర్ గా చట్టసభల్లో స్థానం కల్పించి గౌరవించారన్నారు. రాష్ట్రంలో 14 కార్పొరేషన్లకు ఛైర్మెన్లుగా, 33 మందికి కార్పొరేషన్ డైరెక్టర్లుగా, 20 మంది స్థానిక సంస్థలలో చైర్మన్ లగా, 29 వైస్ చైర్మన్లు, 243 కో ఆప్షన్ సభ్యులుగా, 2 నగరపాలక మేయర్లుగా వివిధ హోదాలలో మైనార్టీలకు రాష్ట్ర చరిత్రలో రాజకీయ సాధికారత కల్పించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి కి దక్కిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీలు ప్రతిరోజు జగన్ నామస్మరణ చేస్తూ జగన్మోహన్ రెడ్డిని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ఈ కూటమి ప్రభుత్వంలో ముస్లిం మైనార్టీల అభివృద్ధి జరగడం లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల హామీగా ప్రతి ఇంటింటికి తిరిగి ఎన్నికల హామీగా ఇచ్చిన రంజాన్ తోఫా ఇప్పటివరకు ఇవ్వలేన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో ఇచ్చిన పథకాలతో మరిన్ని పథకాలు ఇస్తానన్న షాదీ తోఫా, మరణించిన వారి కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలు ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. సూపర్ సిక్స్ లో అమ్మ ఒడి, ఉచిత బస్సు రైతులకు%తీ% భరోసా ఇటువంటి పథకాన్ని అమలు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం లో మైనార్టీలపై దాడులు అధికంగా జరగడం కూడా ప్రజలందరూ చూస్తున్నారని పేర్కొన్నారు. మండపేట మార్కెట్ వ్యవసాయ కమిటీ ఏర్పాటు అయినప్పటి నుంచి ప్రతి కమిటీలో ముస్లిలకు ప్రాధాన్యతను ఇవ్వడం జరిగిందని ప్రస్తుత పాలనలో మండపేట వ్యవసాయ కమిటీలో ముస్లింలకు ప్రాధాన్యతను ఇవ్వకపోవడం ఆశ్చర్యానికి గురి చేసిందన్నారు. నూర్ భాషా దూదేకుల కార్పొరేషన్ కు ఈ రోజుకి కమిటి నియమించకపోవడం పట్ల కూటమి ప్రభుత్వంలో ఉన్న ముస్లింలు పునరాలోచించుకోవాలని లేదంటే ముస్లింలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు.



# జాక్ మిస్సవుతున్న కిక్స్ ఇవే



తొలిఅడుగు, సినిమా టిల్లు సిరీస్ తర్వాత సిద్దు జొన్నలగడ్డ చేస్తున్న సినిమాగా జాక్ మీద ఈపాటికి భారీ అంచనాలు నెలకొనాలి. అయితే బయట అంత ఫీవర్ కనిపించడం లేదు. బుక్ మై షోలో టికెట్ల అమ్మకాలు ట్రెండింగ్ లోకి రాలేదు. పూర్తి స్థాయిలో అన్ని సెంటర్స్ ఓపెన్ కాలేదు కాబట్టి అప్పుడే కంక్లూజన్ కు రాలేం కానీ ఏదో మిస్ అవుతోందనే అనుమానం ఫ్యాన్స్ లో లేకపోలేదు. దానికి కారణమేంటో చూద్దాం. జాక్ ట్రైలర్ బాగానే ఉంది. ఓ రెండు బూతు పదాలు తప్పిస్తే ఫిర్యాదు చేసేంత బ్యాడ్ కంటెంట్ లేదు. సిద్దు మార్కు కామెడీ డైలాగులు పెట్టిన బొమ్మరిల్లు భాస్కర్ ఈసారి యాక్షన్ ఎపిసోడ్లు జొప్పించాడు. వాటిలో కూడా ఫన్ ఉంది.సమస్య ఎక్కడంటే పాకిస్థాన్ తీవ్రవాదులను పట్టుకునే ఇన్వెస్టిగేటివ్ టీమ్ నేపథ్యాన్ని తీసుకోవడం మాస్ కి త్వరగా రీచ్ కావడం లేదు. ఎందుకంటే ఈ పాయింట్ ని సీరియస్ గా చెప్పిన ఎందరో దర్శకులు దాన్ని డ్రై చేశారు. కానీ భాస్కర్ వెరైటీగా దానికి ఎంటర్ టైన్మెంట్ జోడించడమే జాక్ ని కొత్తగా మార్చింది. డీజే టిల్లులో నేహా శెట్టి, టిల్లు స్క్వేర్ లో అనుపమ పరమేశ్వరన్ గ్లామర్ పరంగా వాటికి ప్లస్ అయ్యారు. కానీ జాక్ లో వైష్ణవి చైతన్యని హోమ్లీగా ప్రెజెంట్ చేశారు. సో యూత్ లో తను వేగంగా రిజిస్టర్ కాలేకపోతోంది. తనకు సంబంధించిన ట్విస్టులు కొత్తగా ఉంటాయని చెప్పడం చూస్తే ఏదో దాచారేమో. పబ్లిసిటీ పరంగా జాక్ అన్ని ఫార్మాలిటీస్ పూర్తి చేసుకుంటోంది. అయితే సిద్దు మార్కు వైరల్ ప్రమోషన్లు ఏమైనా జరిగితే బాగుండేదనేది అభిమానుల అభిప్రాయం. ఇందులో నిజం లేకపోలేదు. సంక్రాంతికి వస్తున్నాంకి అనిల్ రావిపూడి చూపించిన ఫార్ములాని ఇంకో రకంగా వాడితే బాగుండేది.

# తెలుగమ్మాయికి బాలీవుడ్ ఛాన్స్




తొలిఅడుగు, సినిమాతెలుగమ్మాయిలకు తెలుగులో ఆశించిన అవకాశాలు రావు కానీ.. వాళ్లు వేరే భాషల్లోకి వెళ్లి సత్తా చాటుతుంటారు. అంజలి, ఆనంది, శ్రీదివ్య, కలర్స్ స్వాతి లాంటి వాళ్లు తమిళంలో ఎంత మంచి పేరు సంపాదించారో తెలిసిందే. ఐతే తెలుగుమ్మాయిలు ఎక్కువగా తమిళంలోకే వెళుతుంటారు కానీ.. హిందీలో అవకాశాలు అందుకోవడం మాత్రం అరుదే.ముందు తరంలో జయప్రద, శ్రీదేవి లాంటి వాళ్లు ఇందుకు మినహాయింపు. తర్వాతి తరంలో హిందీలో ఛాన్సులు సంపాదించిన వాళ్లు కనిపించరు. ఐతే ఇప్పుడు అనన్య నాగళ్ళ బాలీవుడ్ ఛాన్స్ అందుకోవడం విశేషం. తెలుగులో ఎక్కువగా చిన్న సినిమాలే చేసిన ఈ అమ్మాయికి ఇప్పుడు బాలీవుడ్ మూవీలో అవకాశం అందుకున్నట్లు సమాచారం. బాలీవుడ్ పేరున్న నిర్మాణ సంస్థల్లో ఒకటైన ఏక్తా ఎంటర్టైన్మెంట్స్ బేనర్లో అనన్య తొలి హిందీ చిత్రం చేస్తుండడం విశేషం. పైగా ఇది హీరోయిన్ ఓరియెంటెడ్ మూవీ అట. రాకేశ్ జగ్గి అనే దర్శకుడు ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాడు. ఈ సినిమా ఇప్పటికే 50 శాతం పైగా చిత్రీకరణ కూడా పూర్తి చేసుకుంది. ఇందులో అనన్య గిరిజన యువతిగా పెర్ఫామెన్స్‌కు స్కోప్ ఉన్న పాత్ర చేస్తోందట.

# బాలయ్య ఫార్ములా... తమన్నాకు కలిసొచ్చింది



తొలిఅడుగు, సినిమా ఈ నెల విడుదల కాబోతున్న నోటెడ్ సినిమాల్లో ఓదెల 2 బిజినెస్ పరంగా మంచి క్రేజ్ సంపాదించుకుంది. టీజర్ రాక ముందు వరకు దీని గురించి ప్రేక్షకుల్లో పెద్దగా అవగాహన లేదు. ఎందుకంటే ఓదెల రైల్వేస్టేషన్ గా వచ్చిన మొదటి భాగం నేరుగా ఓటిటి రిలీజ్ జరుపుకోవడం, కొంచెం ఏ సర్టిఫికెట్ కంటెంట్ వల్ల కామన్ ఆడియన్స్ కి ఎక్కువ రీచ్ కాలేదు. కానీ నిర్మాత కం రైటర్ సంపత్ నంది ఈసారి థియేటర్ ని టార్గెట్ చేసుకుని మిల్కీ బ్యూటీ తమన్నాని ఎంచుకోవడం సినిమా ఇమేజ్ పెంచడానికి బాగా ఉపయోగపడింది. రిలీజ్ కు ముందే మొత్తం రికవర్ అయిపోయి లాభాలు కూడా వచ్చాయన్న టాక్ ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది. అంకెల సంగతి పక్కనపెడితే ఓదెల 2 మీద ఇంత బజ్ ఏర్పడడానికి కొన్ని కారణాలు కనిపిస్తున్నాయి. మొదటిది బాలయ్య అఖండలో అఘోరా క్యారెక్టర్ ని జనం రిసీవ్ చేసుకున్న తీరుని సంపత్ నంది బాగా స్టడీ చేశాడు. ఎలాంటి భీభత్స రూపం లేకుండా హుందాగా దాన్ని బోయపాటి శీను డిజైన్ చేసిన తీరుని స్ఫూర్తిగా తీసుకుని తమన్నా పాత్రకు రూపకల్పన చేసినట్టు కనిపిస్తోంది. వీటికి తోడు శివుడి సెంటిమెంట్, కాశి బ్యాక్ డ్రాప్, గ్రామ దేవతలు, దెయ్యాలు, ఊళ్ళో హత్యలు ఇలా కంప్లీట్ ప్యాకేజీగా రూపొందించిన వైనం మాస్ జనాల్లో ఆసక్తి రేపుతోంది. ఆ నమ్మకమే బయ్యర్లను ఎక్కువ రేట్లు పెట్టేందుకు పురికొల్పుతోంది. కాంపిటేషన్ పరంగా చూసుకునే ఓదెల 2కి మరుసటి రోజు కళ్యాణ్ రామ్ అర్జున్ సన్నాఫ్ వైజయంతితో పాటు ప్రియదర్శి సారంగపాణి జాతకం వస్తున్నాయి. అయితే మూడు దేనికవే సంబంధం లేని జానర్లు కావడం వల్ల టాక్ పాజిటివ్ గా ఉంటే చాలు జనాలు వస్తారు. మండు వేసవిలో వినోదం కోసం ఎదురు చూస్తున్న ఆడియన్స్ కి ఈ నెలలో హరిహర వీరమల్లు, కన్నప్ప, ఘాటీ లాంటి ప్యాన్ ఇండియా సినిమాలు మిస్సయినప్పటికీ ఇప్పుడొచ్చేవి ఆ కొరత తీరుస్తాయనే నమ్మకమైతే నిర్మాతల్లో ఉంది. ఓదెల 2 మల్టీ లాంగ్వేజెస్ లో విడుదల చేస్తున్నారు. హిందీ వెర్షన్ సైతం బాగా పే చేస్తుందనే ధీమా మేకర్స్ లో ఉంది.



# 'ఎక్స్'లో సమంత రీఎంట్రీ..

తొలిఅడుగు, సినిమా హీరోయిన్ సమంత కొంతకాలం క్రితం తన 'ఎక్స్'ఖాతాని తొలగించారు. అయితే సమంత మళ్లీ ఎక్స్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చారు. ప్రస్తుతం వెండితెరకు దూరంగా ఉంటున్నారు. హీరోయిన్ పాత్రను పక్కన పెట్టిన ఆమె.. నిర్మాతగా ఇండస్ట్రీలో కొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు. 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' అనే బ్యానర్‌పై ఆమె సినిమాలు నిర్మిస్తున్నారు. ఈ బ్యానర్‌లో మొదట రానున్న సినిమా 'శుభం'.ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ని ఆమె ఎక్స్‌లో తొలి పోస్ట్‌గా పెట్టారు. 'పెద్ద కలలతో.. మా చిన్న ప్రేమను మీకు అందిస్తున్నాం' అంటూ సమంత ఈ పోస్ట్‌కి క్యాప్షన్ పెట్టారు. ఈ సినిమాను అందరూ ఆదరిస్తానరని, ఇది నిజంగా తనకు ఎంతో ప్రత్యేకమైందని.. ఇదో గొప్ప ప్రారంభమని సమంత పేర్కొన్నారు. సమంత ఎక్స్‌లో రీ ఎంట్రీ ఇవ్వడంపై ఆమె అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సమంత చివరిగా విజయ్ దేవరకొండతో కలిసి 'ఖుషీ' సినిమాలో కనిపించారు. ఇక ఆమె తదుపరి చిత్రం 'మా ఇంటి బంగారం'. ఈ సినిమాకి కూడా సమంతనే నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా పోస్టర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది.